

# ఉల్లిపాయంత వూళ్లో దొండకాయంత దొంగోడి కత

ఉల్లిపాయంత వూరట!?
ఉల్లిపాయంత వూళ్ళో మునక్కాడంత
ముసిలమ్మ వుందట!? మునక్కాడంత
ముసిలమ్మ దగ్గర బాతుగుడ్డంత బంగారం
వుందట!? బాతు గుడ్డంత బంగారాన్ని
దొండకాయంత దొంగోడు దొంగలాడీసినాడట!?
మునక్కాడంత ముసిలమ్మ పొట్లకాయంత పోలీసుకి కవురుచేసిందట!?
పొట్లకాయంత పోలీసు జీలకర్రంత జీపులో వచ్చాడట. జీలకర్రంత జీపులో వచ్చి
దొండకాయంత దొంగోన్ని పట్టుకున్నాడట! దొండకాయంత దొంగోన్ని లవంగంత లాఠీతో
కొట్టాడట!? లవంగంత లాఠీతో కొడితే దొండకాయంత దొంగడికి సొరకాయంత
సొట్టపడిందట!? దొండకాయంత దొంగోన్ని జామికాయంత జైలులో పెట్టాడట!?
జామికాయంత జైళ్ళో పెట్టి తాటికాయంత తాళం వేసాడట!?
దొండకాయంత దొంగోన్ని పట్టుకున్నందుకు పొట్లకాయంత పోలీసుకి ఇల్లీసు పిల్లంత
ఇనస్పెక్టరు మెచ్చుకున్నాడట!? దొండకాయంత దొంగోడు యేంచేసాడూ?!... తాటికాయంత
తాళాన్ని పూచికపుల్లంత పాసిబద్దతోటి పగలగొట్టాడట!?.... పగలగొట్టి గుమ్మడికాయంత
గుర్రం మీద అరటికాయంత అరణ్యంలోకి పారిపోయాడట!?